పోక్సో కేసులో రిమాండ్

గీసుగొండ, మార్చి 4 : నాలుగేళ్ల బాలికపై లైంగికదాడికి యత్నించిన వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో ఈనెల 1వ తేదీన నేపాల్ దేశానికి చెందిన రాజు దవైపై నాలుగేళ్ల బాలికపై లైంగిక దాడికి యత్నించాడు. నాలుగు రోజులుగా పరారీలో ఉండగా మంగళవారం పార్కు సమీపంలో పోలీసులు పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అతడిపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

'డ్రంక్ అండ్ డ్రైవ్'లో జైలు

నెక్కొండ, మార్చి 4: ఈనెల 2న మండల కేంద్రంలో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఒకరికి జైలు శిక్ష, జరిమానా విధిస్తూ నర్సంపేట సెకండ్‌క్లాస్ స్పెషల్ మెజిస్ట్రేటివ్ తీర్పునిచ్చారు. ఎసల ప్రభాకర్‌కు మూడు రోజుల సాధారణ జైలు, రూ.వేయి జరిమానా విధించినట్లు ఎస్సై మహేందర్ మంగళవారం తెలిపారు.

ఇల్లంద పాఠశాలలో వైఫై

వర్ధన్నపేట, మార్చి 4: మండలంలోని ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థి, సహృదయ సంస్థ నిర్వాహకుడు ఎండీ చోటు ప్రస్తుత విద్యార్థులకు ఇంటర్‌నెట్ సౌకర్యార్థం వైఫై ఏర్పాటు చేయించారు. కంప్యూటర్ విద్య అందించేందుకు ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించాలని గ్రామ వజ్రోత్సవ కమిటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు కోరినట్లు పేర్కొన్నారు. వైఫై ఏర్పాటు, ఏడాది పాటు సేవలు అందించేందుకు నగదు పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు.

నెక్కొండ సొసైటీ పర్సన్ ఇన్‌చార్జిగా కీరునాయక్

నెక్కొండ, మార్చి 4: నెక్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జిగా వరంగల్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ గుగులోత్ కీరునాయక్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సీఈవో మోడెం సురేశ్‌తోపాటు సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

PUPLIC NOTICE

IN THE COURT OF THE HONOURABLE PRINCIPLE FAMILY COURT JUDGE, INTEGRATED COURTS, KALPATARU, AT HYDRABAD
O.P.No. 405 OF 2023

Between:
Soumya Gowlikar ...Petitioner
And
Ravula Bhanu Prasad ...Respondent
To
Ravula Bhanu Prasad, S/o. Ravula Sadanandam, Aged 36 years, Occ: Part time, R/o. H.No. 1-4-63/1, Vishnupuri Colony, Kazipet, Warangal-506 003.

Take notice that the petitioner herein has filed the above **O.P.No. 405 of 2023** to declare the marriage performed between the parties dated **01-03-2015** as dissolved by way of foreign decree dated **25-10-2022** with a consequential relief declaring the petitioner as divorcee and the same is posted on dated **24-03-2025** for your appearance and counter if any. Hence, you are hereby required to appear before the Honourable Principle Family Court Judge by **10.30 a.m.** on dated **24-3-2025** in person failing which the matter may be decided in your absence.

BY THE ORDER OF HONOURABLE PRINCIPLE FAMILY COURT, INTERGRATED COURT, KALPATARU AT HYDERABAD
Sd/- M/S. NISHAAT RAZA,
Advocate & Associates

ఆలయ ఉత్సవ కమిటీలో స్థానికేతరులకు చాన్స్ ఇవ్వొద్దు

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం

గీసుగొండ, మార్చి 4: కొమ్మాల శ్రీలక్ష్మీనర్సింహస్వామి జాతర ఉత్సవ కమిటీలో స్థానికులకు కాకుండా బయటి వ్యక్తులకు చోటు కల్పించటంపై కొమ్మాల, సూర్యతండా కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. మంగళవారం బానోత్ రాఘవేంద్ర విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉత్సవ కమిటీ ఎంపికలో 20 ఏళ్లుగా ఉన్న పద్ధతిని ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి కొనసాగించాలని, మండల నాయకులు చెప్పే చిల్లర మాటలను నమ్మొద్దని కోరారు. పార్టీ కోసం కష్టపడిన తమను ఎమ్మెల్యే పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ చుట్టు పక్క గ్రామాల వారికే కమిటీలో చోటు కల్పించాలని, స్వార్థ రాజకీయం కోసం బయటి గ్రామాల వారికి కమిటీలో చోటు కల్పిస్తూ తమకు అన్యాయం చేయొద్దన్నారు. కాంగ్రెస్ నాయకులు రాములు, నాజు, స్వామి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు రాఘవేంద్ర

కాశీవిశ్వేశ్వరస్వామి ఆదాయం రూ.1,65,190

కాశీబుగ్గ, మార్చి 4: నగరంలోని కాశీబుగ్గ ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన కాశీవిశ్వేశ్వర రంగనాథస్వామి ఆలయ ఆదాయం రూ.1,65,190 వచ్చినట్లు ఆలయ పూర్వ అభివృద్ధి కమిటీ మంగళవారం తెలిపింది. అక్టోబర్ 24 నుంచి మార్చి 4 వరకు నాలుగు నెలల 10 రోజుల్లో కార్తీకమాసం, మహాశివరాత్రి మహోత్సవాల్లో హుండీ కానుకలను లెక్కించినట్లు పేర్కొన్నారు. హుండీల ద్వారా రూ.లక్షా 54వేల 677, విరాళం ద్వారా రూ.10వేలు, 6 డాలర్ల ద్వారా రూ.510 సమకూరినట్లు వివరించారు.

శంభులింగేశ్వరస్వామి ఆదాయం రూ.2,06,300

ఖిలావరంగల్: ఖిలావరంగల్ మధ్యకోటలోని స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయ ఆదాయం రూ.2,06,300 సమకూరినట్లు నిర్వాహకులు మంగళవారం తెలిపారు. హుండీ ద్వారా ఈ ఏడాది రూ.1,09,400, టికెట్లపై రూ.96,900 ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు. కాగా, భక్తులు కానుకలుగా సమర్పించిన వెండీ, బంగారు వస్తువులను మళ్లీ హుండీల్లోనే వేయడంపై భక్తులు ఆగ్రహిస్తున్నారు.

టెక్నో స్టాల్‌ను సందర్శించిన మేయర్



కేంద్ర మంత్రితో టెక్నోస్టాల్‌ను సందర్శించిన మేయర్ గుండు సుధారాణి

వరంగల్, మార్చి 4 : కేంద్ర హౌసింగ్ ఎఫైర్స్, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్‌లోని జైపూర్‌లో నిర్వహిస్తున్న 12వ రీజినల్ ట్రిపుల్ ఆర్, ఎకానమీ ఫోరం ఇన్ ఏషియా, పసిఫిక్ జాతీయ సదస్సులో మంగళవారం అక్కడ ఏర్పాటు చేసిన టెక్నో స్టాల్‌ను కేంద్ర మంత్రి భూపేశ్ యాదవ్‌తో కలిసి మేయర్ గుండు సుధారాణి సందర్శించారు.

పీఏసీఎస్ ప్రత్యేక అధికారి బాధ్యతల స్వీకరణ

చెన్నారావుపేట, మార్చి 4: స్థానిక సహకార సంఘం ప్రత్యేక అధికారిగా సహకార సంఘం అసిస్టెంట్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పీఏసీఎస్ పాలకవర్గంపై పలువురు అవినీతి ఆరోపణలు చేసిన నేపథ్యంలో విచారణ చేపట్టిన అధికారులు పాలకవర్గాన్ని రద్దు చేశారు. ప్రత్యేక అధికారిగా వెంకటేశ్వర్లును నియమించగా బాధ్యతలు స్వీకరించారు. ఆరు నెలల పాటు ప్రత్యేక అధికారి పాలన కొనసాగనుంది.

స్కావెంజర్స్ వేతనాలు విడుదల చేయాలి

గిర్మాజీపేట, మార్చి 4: జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలల స్కావెంజర్స్ ఏడు నెలల పెండింగ్ వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని ఏబీఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్, స్వేరోస్ మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ డీఈవో మామిడి జ్ఞానేశ్వర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ స్కావెంజర్స్ వేతనాలు పెండింగ్ ఉంచడం హేయమన్నారు.

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- కలెక్టర్ సత్యశారద
- టీజీవో ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

కలెక్టరేట్‌లో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ సత్యశారద

ఖిలావరంగల్, మార్చి 4: మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కలెక్టర్ సత్యశారద సూచించారు. మంగళవారం వరంగల్ కలెక్టరేట్‌లో టీజీవో ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఆదివారం సెలవు కానీ, మహిళలకు సెలవు లేదన్నారు. కుటుంబ సభ్యుల క్షేమంతోపాటు శాఖపరమైన అభ్యున్నతిలో మహిళలు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఉద్యోగి మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, దాన్ని అధిగమించేందుకు ప్రేరణ తరగతులకు వెళ్లాలని సూచించారు. టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్నమనేని జగన్‌మోహన్ రావు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు వృత్తిపరమైన బాధ్యతలతోపాటు కుటుంబ బాధ్యతల వల్ల తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారన్నారు. ప్రతి మహిళ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఆరు నెలల కోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. కలెక్టర్‌తో పాటు అధికారులు, సిబ్బంది బీపీ, షుగర్, ఈసీజీ, తదితర వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గైనకాలజిస్ట్ మౌనికరాజ్, కార్డియాలజిస్ట్ షఫీ, డీఆర్వో విజయలక్ష్మి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, డీఆర్డీవో పీడీ కౌసల్యాదేవి, డీపీవో కల్పన, టీజీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, కార్యదర్శి ఫణికుమార్, సహా అధ్యక్షురాలు అనురాధ, డీసీవో నీరజ, హనుమకొండ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, రాజేశ్‌కుమార్, ట్రెస్సా జిల్లా అధ్యక్షుడు రాజకుమార్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గజ్జెల రాంకిషన్, ప్రధాన కార్యదర్శి గాజె వేణుగోపాల్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ చేయూత

కొండాపురంలో నిత్యావసర సరుకులు అందజేస్తున్న పరుపాటి

రాయపర్తి, మార్చి 4: మండలంలోని పలు గ్రామాల్లో మృతుల కుటుంబాలను మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఆర్థికసాయంతోపాటు బియ్యం, వంట నూనె, నిత్యావసర సరుకులను అందజేసి మనోధైర్యం కల్పించారు. మైలారానికి చెందిన అబ్బటి నరసింహారెడ్డి కుటుంబ సభ్యులకు రూ.4వేల నగదు, పెర్కవేడుకు చెందిన అయిత ఉప్పలమ్మ, కొండాపురంలో పులుగుజ్జు సాయమ్మ, బురహాన్‌పల్లికి చెందిన పిట్టల సోమయ్య కుటుంబాలకు 50కేజీల చొప్పున బియ్యం, వంట నూనె, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు లేతాకుల రంగారెడ్డి, రంగు కుమార్, పూస మధు, సంది దేవేందర్‌రెడ్డి, భూక్యా సురేందర్ రాథోడ్‌నాయక్, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, గజవెల్లి ప్రసాద్, తేరాల యాకయ్య, రాజు, కొండ యాకయ్య, పెరటి యాదవరెడ్డి, చిన్నాల రాజబాబు, బండి రాజబాబు, బాషబోయిన సుధాకర్, నిమ్మల కుమార్, చందు రామ్‌యాదవ్, తాళ్లపల్లి సంతోష్‌గౌడ్, గొల్లపల్లి రమేశ్, కుమార్, కిషన్, ఉప్పలయ్య, తాళ్లపల్లి రాజు, ముంజాల రవీందర్, కొమురయ్య, అంజయ్య, మహేశ్ పాల్గొన్నారు. కాగా, కాట్రపల్లిలో వివేకానంద యూత్ అసోసియేషన్ ప్రతినిధుల కోరిక మేరకు స్వామి వివేకానంద విగ్రహ ఏర్పాటుకు అవసరమైన డబ్బులు విరాళంగా ప్రకటించిన పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి భూమి పూజ చేశారు. మొరిపిరాల శివారు జానకమ్మ బండా తండాలో బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త నేతావత్ సోమ్లానాయక్ కుమారుడు నేతావత్ ప్రవీణ్‌నాయక్ – స్వర్ణ వివాహ విందు కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ముద్రబోయిన శ్రీనివాస్, ముప్పిడి మహేశ్, బోనగిరి సతీష్, అంద్రెడ్డి యాకూబ్ రెడ్డి, చిలువేరు సాయిగౌడ్ పాల్గొన్నారు.

పన్నుల వసూళ్ల పురోగతి ఆశాజనకంగా లేదు

గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

పన్నుల వసూళ్ల పురోగతిపై సమీక్షిస్తున్న కమిషనర్

వరంగల్, మార్చి 4 : నగరంలో పన్నుల వసూళ్ల పురోగతి ఆశాజనకంగా లేదని గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం కార్పొరేషన్‌లో ఆమె టాక్సేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆర్ఐల వారీగా పన్నుల వసూళ్లను సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో ఆర్ఐలు కనీస లక్ష్యాలను చేరుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస లక్ష్యాలను చేరుకోని ఆర్ఐ, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిప్యూటీ కమిషనర్లను ఆదేశించారు. అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్నరాణి, రాజేశ్వర్, ఆర్వోలు యూసుఫోద్దీన్, షహజాదీ బేగం పాల్గొన్నారు.

యూజీడీపై సమగ్ర అధ్యయనం

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంపై సమగ్రంగా అధ్యయనం చేసినట్లు కమిషనర్ అన్నారు. ఇంజినీర్లతోపాటు కన్సల్టెన్సీ ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంలో భాగంగా స్ట్రామ్ వాటర్ డ్రైన్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ డక్ట్, చెరువుల అభివృద్ధిపై సమగ్రంగా అధ్యయనం చేశామన్నారు. ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈలు శ్రీనివాస్, మహేందర్, సంతోష్‌బాబు, మాధవి, డీఈలు రాజ్‌కుమార్, కార్తీక్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి సీవో ఏడు గ్రూప్ యూనిట్లతోపాటు 20 వ్యక్తిగత యూనిట్లను ఏర్పాటు చేయించాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మహిళా సంఘాల సభ్యులను భాగస్వాములను చేయాలన్నారు.

ఎంజీఎం దవాఖానలో ఊడి పడ్డ ఎక్స్‌రే యంత్ర భాగం

బెడ్‌పై పడ్డ ఎక్స్‌రే యంత్ర భాగం

వరంగల్ చౌరస్తా, మార్చి 4: ఎంజీఎం దవాఖానలో ఎక్స్‌రే యంత్ర భాగం ఊడి పడింది. ఎమర్జెన్సీ వార్డుకు అనుసంధానంగా ఎక్స్‌రే విభాగం ఉంది. ఇందులో యంత్రాన్ని వినియోగిస్తున్న సమయంలో ఒక్కసారిగా యంత్ర భాగం ఒకటి ఊడిపోయి పేషెంట్‌ను పడుకోబెట్టే బెడ్‌పై పడింది. భారీ బరువుతో ఉండే ఈ భాగం పేషెంట్‌పై పడి ఉంటే చనిపోయే పరిస్థితి ఉండేదని సిబ్బంది చెబుతున్నారు. ఆ సమయంలో పేషెంట్ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని అంటున్నారు. యంత్ర భాగం ఊడిపోవడంతో ఎక్స్‌రే సేవలు నిలిచాయి. టెక్నీషియన్లు తాత్కాలిక మరమ్మతులు చేయడంతో యంత్రాన్ని తిరిగి అందుబాటులోకి తీసుకువచ్చారు.

హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, మార్చి 4 : కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చలేదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం నర్సంపేటలో ఆయన మాట్లాడారు. రుణమాఫీ, రైతుబీమా వడ్ల బోనస్ ఎగవేతకు కాంగ్రెస్ కుట్ర పన్నుతున్నదని విమర్శించారు. రెండు నెలలుగా రైతులకు చెల్లించాల్సిన రూ.438 కోట్ల వడ్ల బోనస్‌ను ఎగ్గొట్టేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. నర్సంపేట నియోజకవర్గానికి మంజూరైన రెండో విడుత పంట నష్టపరిహారానికి సంబంధించి 2,630మందికి ఇప్పటివరకు చెల్లింపులు జరగలేదన్నారు. రూ.2లక్షల లోపు రుణమాఫీ ఇంకా అసంపూర్తిగానే ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు గిట్టుబాటు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొని రైతులు అల్లాడుతుంటే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ యాత్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతుబీమా కోసం ఎల్ఐసీ ప్రీమియం చెల్లించని దౌర్భాగ్య పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని దుయ్యబట్టారు. ప్రభుత్వం రూ.750కోట్లకు పైగా బకాయిలను పెండింగ్‌లో పెట్టిందన్నారు. రేవంత్‌రెడ్డి అసమర్థత వల్ల ఇప్పటికే 476మంది రైతులు మృతిచెందారని, వారికి నేటికీ రైతుబీమా కూడా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నివాళులు అర్పిస్తున్న మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు

నర్సంపేట, మార్చి 4: మండలంలోని కమ్మపల్లిలో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన జినుక ముత్యాలు(55) సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందాడు. మంగళవారం మాజీ సర్పంచ్ వల్గుబెల్లి రంగారెడ్డి ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. తొలుత ముత్యాలు మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు చిలువేరు శ్రీనివాస్, జన్ను రాజు, రమేశ్, శ్రీను, ప్రతాప్‌రెడ్డి, రంగారెడ్డి, వీరయ్య ఉన్నారు.

రాయపర్తిలో ట్రాక్టర్ చోరీ

రాయపర్తి, మార్చి 4: మండల కేంద్రంలో నిలిపి ఉన్న ట్రాక్టర్ చోరీకి గురైంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మైలారం శివారు చక్రూతండాకు చెందిన గుగులోత్ బోజ్యానాయక్ తన ట్రాక్టర్ ఇంజిన్, కల్టివేటర్‌తో ఎరువుల బస్తాలు తీసుకెళ్లేందుకు రెండు రోజుల క్రితం మండల కేంద్రానికి తీసుకువచ్చాడు. తనకు ఖమ్మంలో అత్యవసర పని ఉండటంతో ట్రాక్టర్ ఇంజిన్, కల్టివేటర్‌ను వరంగల్–ఖమ్మం జాతీయ రహదారి సమీపంలోని తన మిత్రుడి ఇంటి సమీపంలో నిలిపి వెళ్లాడు. మంగళవారం వెళ్లి చూడగా కనిపించలేదు. చోరీకి గురైన ట్రాక్టర్ ఇంజిన్ విలువ రూ.7.70లక్షలు, కల్టివేటర్ రూ.30వేలు ఉంటాయని అతడు తెలిపాడు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

నీట్‌కు పరీక్ష కేంద్రాలు గుర్తించాలి

ఖిలావరంగల్, మార్చి 4: ఈ ఏడాది మే 4న జరిగే జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్) నిర్వహణకు జిల్లాలో పరీక్ష కేంద్రాలు గుర్తించాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. మంగళవారం తన చాంబర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో సుమారు 6,300 మంది విద్యార్థులు ఈ పరీక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు. 20గదులు, ఇతర అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలు లేదా కళాశాలలను గుర్తించాలన్నారు. డీసీపీ రవీందర్, అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఆర్వో విజలక్ష్మి, డీఈవో జ్ఞానేశ్వర్, పరీక్షల కోఆర్డినేటర్ సుభాషిణి పాల్గొన్నారు.

అడ్డి వ్యాపారుల ప్రొఫెషనల్ టాక్స్ చెక్కులు అందజేత

కాశీబుగ్గ, మార్చి 4: వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో అడ్డి వ్యాపార సభ్యుల ఆధ్వర్యంలో రూ.5వేల డీసీటీఓ ప్రొఫెషనల్ చెక్కులు చాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి చేతులమీదుగా జీఎస్టీ అధికారులకు పంపిణీ చేశారు. మంగళవారం లక్ష్మీపురంలోని చాంబర్ కార్యాలయంలో వరంగల్ జీఎస్టీ అధికారులు సాగర్, శ్రీనివాస్, జంపయ్య, రమేశ్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం 233 చెక్కుల ద్వారా రూ.11లక్షల 15వేల వారికి అందజేశారు. చాంబర్ కార్యదర్శి మడూరి వేదప్రకాశ్, కోశాధికారి అల్లే సంపత్, అడ్డి సెక్షన్ అధ్యక్షుడు ఎన్‌రెడ్డి లింగారెడ్డి, చాంబర్ సలహాదారు వెల్ది చక్రధర్ పాల్గొన్నారు.

ఔషధ వినియోగం పారదర్శకంగా ఉండాలి

వరంగల్ చౌరస్తా, మార్చి 4: ఔషధాల వినియోగం పారదర్శకంగా ఉండాలని ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ బి.ప్రేమ్‌కుమార్ అన్నారు. మంగళవారం వరంగల్, హనుమకొండ జిల్లాల పరిధిలోని పలు హాస్పిటల్స్, హెల్త్ సెంటర్లను టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహించింది. జిల్లా హాస్పిటల్ స్థాయి నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు అవసరాల మేరకు వార్షిక ఇండెంట్లు పెట్టుకోవాలన్నారు. హనుమకొండ జిల్లా పరిధిలోని టీబీ హాస్పిటల్‌లో తనిఖీల్లో హాస్పిటల్ సూపరింటెండెంట్, ఫార్మసిస్టులను ఉద్దేశించి సాంకేతికంగా ఇండెంట్లను సమకూర్చుకోవాలని సూచించారు. ఎంజీఎం హాస్పిటల్, పోచమ్మకుంట పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కృష్ణమూర్తి, సెంట్రల్ స్టోర్స్ ఇన్‌చార్జి ఫార్మసిస్ట్ ఉప్పు భాస్కర్‌రావు, గ్రేడ్ వన్ ఫార్మసిస్ట్ నళిని, రమాదేవి, రమ్య, నిఖిత, వేణు, వెంకటరమణ పాల్గొన్నారు.

ముగ్గురిపై కేసు

గీసుగొండ, మార్చి 4 : మండలంలోని ఎలుకుర్తికి చెందిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కుమార్ తెలిపారు. అల్లం సుజాత, కుమారస్వామి దంపతులపై అల్లం ప్రశాంత్, అల్లం ఆదినారాయణ, అల్లం లక్ష్మీ దాడిచేసి గాయపరిచినట్లు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. సుజాత – కుమారస్వామి దంపతులు ఇల్లు నిర్మించుకుంటున్నారు. తన భూమి ఆక్రమించి గోడ కడుతున్నవంటూ ప్రహరీని కూలగొడుతున్న ప్రశాంత్‌ను అపేందుకు వచ్చిన సుజాత, భర్త కుమారస్వామి, కోడలు అర్చనపై ముగ్గురు మూకుమ్మడిగా దాడిచేసి తీవ్రంగా కొట్టారు. దీనిపై విచారించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

నర్సంపేట, మార్చి 4: మండలంలో గుడుంబా తరలిస్తున్న ఓ వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. మండలంలోని మాధన్నపేట శివారులో మంగళవారం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించారు. పర్శనాయక్‌తండాకు చెందిన బానోత్ సమ్మయ్య బైక్‌పై గుడుంబా తరస్తుండగా పట్టుకున్నారు. బైక్, 5లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, అతడిపై కేసు నమోదు చేసినట్లు నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి, ఎస్సై శార్వాణి తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ పోలీసులు లింగేశ్వర్, వాజిద్, సురేందర్, స్వర్ణలత, నాగరాజు, దిలీప్, హైమద్, శివరాజు, రంజిత్ ఉన్నారు.

గుట్కాలు పట్టివేత

గీసుగొండ, మార్చి 4 : టాస్క్‌ఫోర్స్ పోలీసులు, గీసుగొండ పోలీసులు దాడి చేసి గుట్కాలు పట్టుకున్నారు. గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ దూపకుంటలో పోశాల ప్రదీప్ వద్ద గుట్కాలు ఉన్నట్లు సమాచారం రాగా, అతడి ఇంటిపై దాడి చేసి భారీగా గుట్కాలు పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ రంజిత్ తెలిపారు. గుట్కాలు, పలు రకాల పొగాకు ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నామని, వాటి విలువ రూ.23,220 ఉంటుందని పేర్కొన్నారు. వాటిని సీజ్ చేసి తదుపరి చర్యలకు గీసుగొండ సీఐ మహేందర్‌కు అప్పగించినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★లేడీ టెలికాలర్స్, బ్యాగ్‌రౌండ్ పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857

PLOT FOR SALE

★ఇంటి స్థలం యాదగిరిగుట్టకి 1 కి.మీ., వరంగల్ హైవేకి 3 కి.మీ., రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కి అతి దగ్గరలో రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మబడును. B.T. Road Face... ఈరోజే ఇల్లు/కాటేజ్/గెస్ట్‌హౌస్ కట్టుకోవచ్చు. LRS కలదు. Cont: 6300765739.
NT-329217

పాస్‌పోర్ట్ పోయినది

బూరగడ్డ జ్యోతి W/o ఉపేందర్, R/o ఇ.నెం. 1-7-1550, శ్రీనివాస నగర్ కాలనీ, బాలసముద్రం, హన్మకొండ. నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్‌నెం. F9564073 గలదు, నేను తేది. 24-11-2024, ఉ॥ గం. 11.30 లకు హన్మకొండ నుండి హైదరాబాద్‌కు వెళ్లేక్రమంలో పోయినది. ఎంత వెతికనను దొరకలేదు. ఎవరికైనా దొరికినచో ఈక్రింది నెంబరుకు సంప్ర;
Call: 9704751228

**గమని